అభివృద్ధి పథంలో తల్లెంవారిపల్లి


ప్రారంభోత్సవానికి సిద్ధమైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తల్లెంవారిపల్లె


తల్లెంవారిపల్లె, కొత్తపల్లె, జీవీపురం గ్రామాలకు నూతనంగా ఏర్పాటు చేసిన సిమెంటు రోడ్డు

- సీఎం సలహాదారుడు ఆర్.ధనుంజయరెడ్డి చొరవ
- చదువుకున్న గ్రామంలో కోట్లాది రూపాయలతో నిర్మాణాలు
- నేడు ఉన్నత పాఠశాల, అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం

ఓబులవారిపల్లె : మొనంగానే ఎదగడం జీవితంలో అందరికీ సాధ్యమే. కానీ ఎంత ఎత్తుకు ఎదిగినా స్వగ్రామాన్ని, పెరిగిన చోటును మరవకుండా ఏదో చేయాలనే సంకల్పం కలిగిన వారూ ఉన్నారు. వారిలో మౌలిక సదుపాయాలు కల్పించి.. అభివృద్ధి పనులు చేయించేందుకు ముందుకు వచ్చాడు.. ధనుంజయరెడ్డి.

రైల్వేకోడూరు మండలం అనంతరాయపేటకు చెందిన ధనుంజయరెడ్డి మండలంలోని తల్లంవారిపల్లెలోని అమ్మమ్మ గారి ఇంట్లో ఉంటూ చదువుకున్నారు. ఓబుళవారిపల్లెలో పదో తరగతి పూర్తి చేసుకున్నారు. అనంతరం అంచెలంచెలుగా ఎదిగి.. ముఖ్యమంత్రి సలహాదారులుగా పనిచేస్తున్నారు. తన స్వగ్రామాన్ని బాగు చేయాలని ప్రభుత్వం నుంచి కోట్లాది రూపాయలు సాధించి అభివృద్ధి పనులు చేపట్టారు. గ్రామానికి రోడ్లు, విద్యుత్తు ఉపకేంద్రం, నూతన పాఠశాల భవనం నిర్మించారు. మరిన్ని పనులు చేయిస్తున్నారు.

దశాబ్దాల కల సాకారం

గాదెల పంచాయతీ పరిధిలోని తల్లెంవారిపల్లెలో దశాబ్ద కాలంగా పక్కా రోడ్డు లేక ఇబ్బంది పడ్డారు. ఎన్ని ప్రభుత్వాలు ఏర్పడినా ప్రజల కల సాకారం కాలేదు. 2019లో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రాగానే సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు సాయం రూ.2 కోట్ల వ్యయంతో తల్లెంవారిపల్లె నుంచి గాదెల వెంకటాపురం, గాదెల కొత్తపల్లెకు సీసీ దారులు వేయించారు. ఇవి ప్రజలకు ఎంతగానో ఉపయోగకరంగా మారింది.

విద్యుత్తు కేంద్రం మంజూరు

గాదెల, గాదెల వెంకటాపురం పంచాయతీలలోని గ్రామాలకు మెరుగైన విద్యుత్తు అందించేందుకు రూ.2.20 కోట్లతో నూతన సబ్ స్టేషన్‌ను మంజూరు చేయించారు. వెంటనే పనులు ప్రారంభించారు. ఇది పూర్తి చేస్తే చుట్టుపక్కల గ్రామాల రైతులకు, గృహాలకు నాణ్యమైన విద్యుత్తు సరఫరా అవుతుందని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అటవీ శివారు విద్యార్థులకు కార్పొరేట్ విద్య

అటవీ శివారు గ్రామాలైన గాదెల, కొత్తపల్లె, తల్లెంవారిపల్లె, ఎస్టీ కాలనీ, నూకనపల్లె, తల్లెంవారిపల్లె, కృష్ణంపల్లె, తదితర గ్రామాల విద్యార్థులు ఉన్నత చదువులకోసం పట్టణాలకు లేదా మండల కేంద్రానికి వెళ్లాల్సిందే. తమ పిల్లలను అంత దూరం పంపలేక చదువు మాన్పించే పరిస్థితులు ఉండేవి. ఇది తెలుసుకున్న ధనుంజయరెడ్డి విద్యార్థులకు కార్పొరేట్ విద్య అందించాలనే సంకల్పంతో తల్లెంవారిపల్లెకు జడ్పీ పాఠశాల మంజూరు చేయించారు. దాదాపు మూడు కోట్ల రూపాయల నిధులతో పాఠశాల నూతన భవన నిర్మాణ పనులు ప్రారంభించారు. తరగతి గదులు, డిజిటల్ బోర్డులు, ఎల్‌ఈడీ టీవీలు, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశారు. దీంతో విద్యార్థులు గ్రామ సమీపంలోనే చదువుకొనేందుకు అవకాశం లభించింది. విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఊరు మారింది.. బడి మారింది



మారుమూల అటవీ శివారు గ్రామం గాదెల తల్లెంవారిపల్లెను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. సీఎం సలహాదారులు ఆర్.ధనుంజయరెడ్డి చొరవతో మా ఊరు మారింది.

\- చిన్నిరెడ్డి ఆశోక్‌రెడ్డి, తల్లెంవారిపల్లె గ్రామం, ఓబులవారిపల్లె

జగన్ ప్రభుత్వంలోనే అభివృద్ధి



ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోని వచ్చాక గాదెల పంచాయతీ అభివృద్ధిచెందింది. నూతన సచివాలయం, రైతు భరోసా కేంద్రం నిర్మించారు. ధనుంజయరెడ్డి సహకారంతో పక్కా రోడ్లు, విద్యుత్ సబ్ స్టేషన్, పాఠశాల వచ్చాయి.

\- కర్రతోటి కృష్ణయ్య, సర్పంచ్, గాదెల, ఓబులవారిపల్లె

రాజంపేటలో పోలీసు కవాతు


రాజంపేట పట్టణంలో కవాతు చేస్తున్న పోలీసులు

రాజంపేట : రాజంపేటలో ఆదివారం పోలీసులు కవాతు నిర్వహించారు. డీఎస్పీ చైతన్య నేతృత్వంలో సీఐ మద్దయ్యఆచారి, సిబ్బంది పట్టణంలో కలియదిరిగారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో పోలీసు కవాతు నిర్వహిస్తున్నామని, ప్రజలు ఓటును స్వేచ్ఛాయుత వాతవరణంలో వినియోగించుకునేలా చూడాలని కోరారు.

ఎన్నికల ప్రచారం


ఓటు అభ్యర్థిస్తున్న సర్పంచులు, ఎంపీటీసీలు

చిన్నమండెం : మండలంలోని కొత్తపల్లి, దిగువగొట్టివీడు గ్రామాలలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డికి మద్దతుగా ఎంపీటీసీలు, సర్పంచులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో భాగంగా ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీగా మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యేగా శ్రీకాంత్‌రెడ్డిలను మరోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు భూమసాని అంజలి, లక్ష్మణరెడ్డి, రాజమ్మ, వెంకటరమణ దంపతులు, ఎంపీటీసీ శ్యామ్‌చంద్ర, శ్రీదేవి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రమణ, బాచిరెడ్డి, చుక్క అంజనప్ప, పెద్దరెడ్డప్పరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

సామాజిక మాధ్యమాలే కీలకం


సోషల్ మీడియా కార్యకర్తలతో మాట్లాడుతున్న కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు అర్బన్ : రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ సామాజిక మాధ్యమాలదే కీల పాత్ర అని, ప్రతి ఒక్కరూ సైనికుడిలా పనిచేసి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా గెలిపించుకోవాలని ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు తెలిపారు. నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సామాజిక మాధ్యమ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే 40 రోజులలో ప్రతిపక్ష పార్టీలు మీడియా సంస్థలను ఉపయోగించుకొని ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తాయన్నారు. రాజంపేట ఎంపీగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని, కోడూరు శాసనసభ్యులుగా తనను ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్ కొండూరు అజయ్ రెడ్డి, కొల్లం గంగిరెడ్డి, జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, రామిరెడ్డి ధ్వజారెడ్డి, ముప్పాల హేమనవర్మ, ఎల్‌వి.మోహన్ రెడ్డి, జడ్పీటీసీ రత్నమ్మ, తోట శివ సాయి, ప్రవీణ్ కుమార్, చంద్ర, రవి, అనిల్‌కుమార్‌రెడ్డి, పర్దీన్ తదితరులు పాల్గొన్నారు.

మసీదును ప్రారంభించిన ప్రభుత్వవిప్

రైల్వేకోడూరు పట్టణంలోని కొత్త కోడూరులో నూతనంగా నిర్మించిన మసీదును ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు ఆదివారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ కొత్తకోడూరులో మసీదు నిర్మాణానికి స్థలం, ముస్లింలు అందరికీ పవిత్రమైన ఈద్గా స్థలాన్ని కేటాయించినట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముస్లింల పక్షపాతి అన్నారు. రంజాన్ ఉపవాస దీక్షలు సందర్భంగా ప్రతి ఒక్కరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగేంద్ర, అన్వర్ బాష, సుధాకర్ రాజు, శివయ్య, శివసాయి, సిహెచ్ రమేష్, కరిముల్లా, ఫరూక్, రియాజ్, షఫీ, అబ్బాస్, వల్లి, మస్తాన్, రహీమ్, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ స్వరాజ్యానికి ప్రతిరూపం సచివాలయాలు

ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి


ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డికి స్వాగతం పలుకుతున్న ప్రజలు

లక్కిరెడ్డిపల్లి : గ్రామ స్వరాజ్యానికి ప్రతి రూపంగా జగనన్న ప్రవేశపెట్టిన గ్రామ సచివాలయాలు నిలుస్తున్నాయని వైఎస్సార్‌సీపీ రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. లక్కిరెడ్డిపల్లె మండలం, దప్పేపల్లెలో నూతనం సచివాలయం, వైఎస్సార్ రైతు భరోసా, డాక్టర్ వైఎస్సార్ విలేజ్ క్లినిక్ భవనాలను ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, జడ్పీటీసీ రమాదేవి, మాజీ ఎంపీపీరెడ్డయ్యలతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. కాంత్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి పారదర్శకంగా ప్రజలకు సేవలందిస్తున్నారన్నారు. కోట్లాది రూపాయలతో శాశ్వత కార్యాలయ భవనాలను నిర్మించి పల్లెల్లో మార్పునకు శ్రీకారం చుట్టారన్నారు. రైతులకు విజ్ఞాన కేంద్రాలుగా వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాలు ఉపయోగపడుతున్నాయని తెలిపారు. ప్రతి పంటనూ రైతులు ఈ–క్రాపింగ్ చేయించుకోవాలన్నారు. పండించిన పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేస్తోందన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతోపాటు గ్రామంలోనే వైద్య సేవలు అందుబాటులో ఉండేలావైఎస్సార్ విలేజ్ క్లినిక్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. 12 రకాల వైద్య సేవలు అందిస్తారని, 14 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. అంతకు ముందు నూతన భవనాల ప్రారంభానికి విచ్చేసిన ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డికి స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సిద్దారెడ్డి, జైచంద్రారెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, మల్లికార్జు రెడ్డి, ధర్మారెడ్డి, రంగారెడ్డి, అంబాబత్తిన రమేష్, నరేషం, రాజారెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, ఓబులేశు, పవన్ కుమార్ రెడ్డి, లక్ష్మీనారాయణ, శంకర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

చెన్నముక్కపల్లెను ఆదర్శంగా తీర్చి దిద్దుతాం

రాయచోటి టౌన్: ప్రజల సుఖ సంతోషాలే ధ్యేయంగా సీఎం జగన్ పాలన సాగుతోందని, చెన్నముక్కపల్లెను ఆదర్శంగా తీర్చిదిద్దుతామని రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. సర్పంచ్ మమత ఆధ్వర్యంలో చెన్నముక్కపల్లె సచివాలయాన్ని ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పేదలకు అర్హత కలిగిన వారికి ఇళ్ల పట్టా రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి లబ్ధిదారులకు ఇంటి స్థలాలపై సర్వహక్కులు కల్పిస్తున్నారని తెలిపారు. రాయచోటి పట్టణ శివారున నారాయణరెడ్డిగారిపల్లెలో 6050 ఇళ్లు, చెన్నముక్కపల్లెలో 1000, శిబ్యాలలో 300, ఎగువ అబ్బవరంలో 300, వరిగలో 400 ఇళ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. రాయచోటిలో 100 పడకల ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణం, లెక్టర్, ఎస్పీ కార్యాలయాలతో పాటు మరో 95 కార్యాలయాలు ఏర్పాటు అయ్యాయని తెలిపారు. మోడీతో పొత్తు కోసం చంద్రబాబునాయుడు ఢిల్లీలో 48 గంటలగా నిరీక్షించారన్నారు. జగన్ పాలనలో ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందుతుండటంతో చంద్రబాబుకు సొంతంగా పోటీ చేసే ధైర్యం లేక పొత్తుల కోసం వెంపర్లాడుతున్నాడని ఆరోపించారు. ఊపిరి ఉన్నంత వరకు ప్రజల సంక్షేమం,అభివృద్ధే ధ్యేయంగా పనిచేసి రుణం తీర్చుకొంటానన్నారు. ఈ కార్యక్రమంలో ఫయాజ్ బాష, వెంకటేశ్వర్లు రెడ్డి, రాయవరం శ్రీనివాసులు రెడ్డి, పోలు సుబ్బారెడ్డి, పల్లపు రమేష్, రామచంద్రారెడ్డి, ప్రభ్కార్‌రెడ్డి, హబీబుల్లాఖాన్, కొలిమి హానూన్ బాష, అన్నా సలీం, తిరుపాల్ నాయుడు, జాఫర్ ఆలీఖాన్, రఘునాథ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మిథున్‌రెడ్డి, ఆకేపాటి గెలుపునకు కృషి

రాజ్యసభ సభ్యుడు మేడా రఘునాథరెడ్డి


మాట్లాడుతున్న ఎంపీ మేడా రఘునాథరెడ్డి, పక్కన ఎంపీ మిథున్‌రెడ్డి, జడ్పీచైర్మన్ ఆకేపాటి

వీరబల్లి(రాజంపేట) : వైఎస్సార్ ఉభయ జిల్లాలో సెంటిమెంట్ సెగ్మెంట్‌గా రాజంపేటకు ప్రత్యేక స్థానం ఉందని, మరోసారి ఈ సెగ్మెంట్‌ను వైఎస్సార్‌సీపీ దక్కించుకునేలా అందరూ సమన్వయంతో పనిచేయాలని రాజ్యసభ సభ్యుడు మేడా రఘునాథ రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో వీరబల్లి వైఎస్సార్‌సీపీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి పీవీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డి గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు. చిన్న చిన్నలోపాలు, భేదాభిప్రాయాలు సరి చేసుకొని ముందుకెళ్లడమే అందరి లక్ష్యమన్నారు. ఆరుమండలాల్లో కూడా మిథున్‌రెడ్డి, ఆకేపాటికి అత్యధిక మెజార్టీ వచ్చేలా కలిసకట్టుగా పనిచేద్దామని క్యాడర్‌కు పిలుపునిచ్చారు. ఎంపీ మిథున్‌రెడ్డి మాట్లాడుతూ వీరబల్లి ప్రాంత అభివృద్ధికి కలిసికట్టుగా కృషిచేస్తున్నామన్నారు. మంచి పథకాలు తిరిగి కొనసాగాలంటే కచ్చితంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. ఎమ్మెల్యే మేడామల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కార్యకర్తలు కలిసికట్టుగా యుద్ధానికి సిద్ధం కావాలన్నారు. పేదలకు కోసం బటన్ నొక్కి వారి ఖాతాల్లో నగదు జమచేస్తూ వచ్చిన ముఖ్యమంత్రికి అండగా నిలవాలన్నారు. ఈవీఎంలో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల గుర్తు ఫ్యాన్ బటన్ నొక్కాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు, కార్యక్రమాలను తీసుకొచ్చారన్నారు. ఎమ్మెల్యేగా మరోసారి నియోజకవర్గ ప్రజలకు సేవచేసే భాగ్యం కల్పించాలని అభ్యర్థించారు. ఈ సమావేశంలో గాలివీటి రాజేంద్రనాథ రెడ్డి, గాలివీటి విజయభాస్కర్‌రెడ్డి, గాలివీటి మదన్‌రెడ్డి, వీరనాగిరెడ్డి, వీఆర్‌రెడ్డిలతోపాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అంతకముందుగా మిథున్‌రెడ్డి, ఆకేపాటి అమరనాథరెడ్డి, మేడారఘునాథరెడ్డి, మేడామల్లికార్జునరెడ్డిలకు కార్యకర్తలు ఘన స్వాగతం పలికి, గజమాలతో ఘనంగా సత్కరించారు.

విద్యార్థులు ఉన్నతాశయంతో చదవాలి


మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి

సిద్దవటం : విద్యార్థులు క్రమశిక్షణతో చదివినప్పుడే మేధావులు అవుతారని జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు. మండలంలోని మాధవరం-1 గ్రామంలోని హ్యాపీ కిడ్స్ హైస్కూల్ 17వ వార్షికోత్సవం శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ విద్యకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారన్నారు. ధనికులతో సమానంగా చదివేలా గ్రామంలో స్కూల్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. బలహీన వర్గాల సంక్షేమం కోసం సీఎం 126 సార్లు బటన్ నొక్కి వారి ఖాతాలకు నిధులు జమ చేశారన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల ఫ్యాన్ గుర్తు బటన్ నొక్కి సీఎంకు అండగా నిలవాలన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ బోర్డు డైరెక్టర్ ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి, వైఎస్ఆర్‌సీపీ రైతు విభాగం మండల కన్వీనర్ పల్లి సుబ్బరామిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి, వల్లిచాన్, జానకిరామయ్య, మేకపాటి సుబ్బారెడ్డి, మేరువ ప్రసాద్, అనిల్‌కుమార్‌రెడ్డి, శివకుమారి, ప్రధానోపాధ్యాయుడు శ్రీరాములు, తాజుద్దీన్, మాధవరం రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎన్ని పార్టీలు ఏకమైనా వైఎస్సార్‌సీపీదే విజయం


మాట్లాడుతున్న వెంకటరమణ

చిట్వేలి : సంక్షేమ పాలన అందించిన వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని రాష్ట్ర కనీస వేతన సవరణ చట్టం బోర్డు సభ్యులు మలిశెట్టి వెంకటరమణ పేర్కొన్నారు. చిట్వేలిలో విలేకరులతో ఆదివారం ఆయన మాట్లాడుతూ ఓటమి భయంతోనే చంద్రబాబు పొత్తులు పెట్టుకుంటున్నారని, రాజకీయ రంగులు మార్చడం చంద్రబాబు నైజమన్నారు. ఎన్ని పార్టీలు ఏకమై వచ్చినా వైసీపీ విజయాన్ని ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు. జగన్ మోహన్ రెడ్డినే మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని ప్రజలు కృతనిశ్చయంతో ఉన్నారన్నారు.

ప్రతి విద్యార్థి లక్ష్యంతో ముందుకు సాగాలి


జ్యోతులను వెలిగిస్తున్న జిల్లా జడ్జి కృష్ణన్ కుట్టి, రాష్ట్ర డీపీపీ సుదర్శన్‌రెడ్డి

గాలివీడు : ప్రతి విద్యార్థి లక్ష్యంతో ముందుకు సాగాలని రాష్ట్ర డీపీఓ సుదర్శన్‌రెడ్డి, జిల్లా జడ్జి కృష్ణన్ కుట్టి, వైస్ ఎంపీపీ యదుభూషన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చైర్మన్ నాగభూషన్‌రెడ్డి, జేసీసీ కన్వీనర్ ఖాదర్‌మోహిద్దీన్(ఎస్‌కే)లు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని రవిచంద్ర, గౌతమ్ పాఠశాలలో వెల్‌కమ్ స్వర-2024 ఫేర్‌వెల్ డే వేడుకను ఘనంగా నిర్వహించారు వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుకునే దశలోనే అన్ని రంగాలపై అవగాహన పెంచుకోవాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా రాణించి జీవితంలో పైకి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో షింటో ఇమాన్యుయేల్, థామస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జగనన్నను తిరిగి సీఎం చేసుకుందాం

రామాపురం : మండలంలోని గువ్వలచెరువులో వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న రాయచోటి శాసనసభ్యుడు గడికోట శ్రీకాంత్‌రెడ్డి, రాజంపేట పార్లమెంటు సభ్యుడిగా పోటీ చేయుచున్న పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిలకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించుకుని తిరిగి జగనన్నను సీఎం చేసుకుందామని జిలానీ, ఫిరోజ్, మాజీ సర్పంచ్ ముబారక్, ఎంపీటీసీ మౌలా ఓటర్లను అభ్యర్థించారు.

వైభవంగా గంగమ్మ తల్లి జాతర

ఒంటిమిట్ట : మండలంలోని మలకాటుపల్లి సమీపంలోని సాలాబాద్ వద్ద వెలసిన వీర గంగమ్మ తల్లి జాతర ఉత్సవాలు ఆదివారం వైభవంగా నిర్వహించారు. బండలాగుడు పోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వేకువ జాము నుంచే వీరగంగమ్మ తల్లిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. అర్చకులు అమ్మవారికి కుంకుమార్చన, అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. పట్టువస్త్రాలు, బంగారు ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించారు. సాయంత్రం బండలాగుడు పోటీలను వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు పాటూరి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ పోటీలలో మైదుకూరు మండలం, పోతిరెడ్డిపాడు గ్రామానికి చెందిన మూల ప్రభాకర్ రెడ్డి ప్రథమ, బద్వేల్ మండలం, కుమ్మరకొట్టాల గ్రామానికి చెందిన వినుకొండ రఫీ ఎద్దు ద్వితీయ, వల్లూరు మండలం గోసులవారిపల్లి గ్రామానికి చెందిన సోమిరెడ్డి వెంకటసుబ్బారెడి ఎద్దు తృతీయ, మైలవరం మండలం చిన్న కొమ్మర్లగ్రామానికి చెందిన ఎస్కే జయరాం రెడ్డి ఎద్దు నాల్గో బహుమతిని గెలుచుకున్నాయి. ఎద్దుల యజమానులకు ఉత్సవ కమిటీ నిర్వాహకులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాటూరు సుబ్బారెడ్డి, కూండ్ల ఓబుల్ రెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, మండపంపల్లి మనోహర్ రెడ్డి, తిప్పన మనోహర్ రెడ్డి, వీరారెడ్డి, పాటూరి గంగిరెడ్డి, సికెభాస్కర్ రెడ్డి, శివారెడ్డి, పాలెం సుబ్బారెడ్డి, వెంకట శేషారెడ్డి పాల్గొన్నారు.

మాలే పెద్దయ్యస్వామి తిరునాల

చిన్నమండెం : మండలంలోని దేవగుడిపల్లె ఇలవేల్పు మాలే పెద్దయ్యస్వామి తిరునాల ఆదివారం ఘనంగా ముగిసింది. తెల్లవారుజామున చింతోల్లమాలి నుంచి దేవరెద్దును, సెలగోలమ్మను ముస్తాబు చేసుకుని కురవల్లి మీదుగా దేవగుడిపల్లె నుంచి దేవర ఇంటికి చేరుకొని అక్కడ పూజలు జరిపారు. అనంతరం బాహూజీన గర్‌కాలనీ మీదుగా జల్లావాండ్లపల్లె ఎద్దు దాసరి ఇంటికి దేవరెద్దు చేరుకోవడంతో జాతర ముగిసింది. ఆదివారం రాత్రి చింతోల్లమాలి నందు గంగదొడ్డి కార్యక్రమం ఘనంగా జరిగింది.

క్లుప్తంగా

ఇరుగులమ్మకు పూజలు


పూజలందుకున్న ఇరుగులమ్మ

సిద్దవటం : మండలంలోని సిద్దవటం సమీపంలో వెలసిన ఇరుగులమ్మ మాత అమ్మవారికి ఆదివారం భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి వెంకటరమణ అమ్మవారికి అభిషేకం, అలంకరణ, సహస్ర నామార్చన పూజలు జరిపారు. భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. వై.మునిస్వామి దంపతులు అన్నదానం చేశారు.

భక్తి శ్రద్ధలతో చండీ హోమం


చండీ హోమంలో పూర్ణాహుతి సమర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి టౌన్ : భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఉదయం అమ్మవారి ఆలయానికి ఎదురుగా ఆలయ పాలక మండలి అధ్యక్షురాలు పోలంరెడ్డి విజయ, ఆలయ ఈవో డివి రమణారెడ్డి ఆధ్వర్యంలో చండీ హోమం నిర్వహించారు. వేదపండితులు ప్రవణానంద గిరి స్వామి, ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు జరిపారు. రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి చండీ హోమంలో పాల్గొని పూర్ణాహుతి సమర్పించారు. అనంతరం ఆయన స్వామి వారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోమాలు, యాగాల వలన వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని ఆకాంక్షించారు. ఆలయ పాలక మండలి సభ్యులు, ప్రధాన అర్చకులు ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు.

మైక్‌సెట్ వితరణ


ఆలయానికి మైక్‌సెట్ అందజేస్తున్న సర్పంచ్

నందలూరు(రాజంపేట) : మండలంలోని నాగిరెడ్డిపల్లి చాయతీ, నారాయణరాజుపేట గ్రామ సమీపంలో కొలువైన భ్రమరాంబికా మల్లికార్జునస్వామి దేవస్థానానికి మండల సర్పంచుల అధ్యక్షుడు సూర్యనారాయణ మైక్‌సెట్ వితరణ చేశారు. అనంతరం ఆలయంలో పూజలు చేశారు. అనంతరం సూర్యనారాయణను ఆలయ ధర్మకర్త కమ్మర సర్వేశ్వర ఆచారి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆదినారాయణ, ఎముక దుర్గయ్య, అక్కి వెంకటరమణ, తుమ్మాది శివకుమార్, పొమ్మల శివ నరసింహులు, వెంకటసుబ్బయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యసభ సభ్యుడికి సన్మానం


రాజ్యసభ సభ్యుడు మేడా రఘునాథరెడ్డిని దుశ్శాలువతో సన్మానిస్తున్న దృశ్యం

సంబేపల్లె : రాజ్యసభ సభ్యుడు మేడా రఘునాథ రెడ్డిని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి చిదంబర్ రెడ్డి ఆదివారం పుష్పగుచ్ఛాలు అందించి శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం మండలంలోని గుట్టపల్లెలో రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని కలిసి పలు సమస్యలపై చర్చించారు. వీరితోపాటు నాయకులు ఆవుల మల్లికార్జునరెడ్డి, ఉపాధ్యక్షులు రవీంద్ర నాయుడు, మాజీ సర్పంచ్ పి వెంకటరమణ ఉన్నారు.

పుణ్యమూర్తి మొల్లమాంబ

రాజంపేట టౌన్ : భక్తిసాధనలో తన జీవితాన్ని తరింపచేసుకున్న పుణ్యమూర్తి మహాకవయిత్రి మొల్లమాంబ అని మొల్ల సాహితీ పీఠం వ్యవస్థాపక అధ్యక్షుడు విద్వాన్ డాక్టర్ గానుగపెంట హనుమంతరావు తెలిపారు. స్థానిక ఫ్యూచర్ మైండ్ పాఠశాలలో మొల్ల సాహితీ జయంతి ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ మొల్ల మేటి రచనలు చేసి స్త్రీజాతికి వన్నె తీసుకొచ్చారని కొనియాడారు. స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ పసుపులేటి శంకర్ మాట్లాడుతూ మహాకవయిత్రి మొల్ల పేరిట పురస్కారం అందుకోవడం తన పూర్వజన్మ సుకృతమని తెలిపారు. అంతకు ముందు మొల్లమాంబ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలుగుభాషా సంరక్షణ సమితి ప్రతినిధులు కాకర్ల రాముడు, గంగనపల్లె వెంకటరమణ, మొల్ల సాహితీపీఠం ప్రధాన కార్యదర్శి జీవీ.మనోజ్‌కుమార్, నందకిషోర్‌గౌడ్, ప్రొఫెసర్ డాక్టర్ కాశిగారి ప్రసాద్, నారాయణరాజు, పలుకూరి వెంకటరమణ, యూపీ.రాయుడు పాల్గొన్నారు.